
స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 2 । ఏప్రిల్ । 2025 । పేజీలు : 19



### శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష గన్నేరు పూలతో పుష్పార్చన



2 లో









# అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ


- ఊరూరా సన్న బియ్యం జాతర
- సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- పలు గ్రామాలల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధి దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించగా ఊరూరా సన్న బియ్యం జాతర కొనసాగింది. ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో వివి ధ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యే లు ఆయా ప్రాంతాల్లో ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మిగతా 2లో..



### ప్రభుత్వ ఉద్యోగి దారుణ హత్య

- తలపై గొడ్డలితో నరికి హత్య చేసిన దుండగులు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



2 లో



2 లో

### హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

### తాడిచెర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సి అండ్ ఎండి సందీప్ కుమార్ సుల్తానియా

- డేంజర్ జోన్ ఇళ్ల సేకరణకు చర్యలు తీసుకోండి
- వినతిపత్రం అందజేసిన భూ నిర్వాసితులు
- సానుకూలంగా స్పందించిన జెన్కో సిఎండి

3 లో





## శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష గన్నేరు పూలతో పుష్పార్చన



హనుమకొండ , ఏప్రిల్ 01, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరం లోని శ్రీ భద్రకాళి దేవస్థానములో శ్రీ భద్రకాళి వసంత నవరాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష గన్నేరు పూలతో పుష్పార్చన అంగ రంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు.

## ప్రభుత్వ ఉద్యోగి దారుణ హత్య

### -తలపై గొడ్డలితో నరికి హత్య చేసిన దుండగులు

### -ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున భజన తండా శివారులో ప్రభుత్వ ఉద్యోగి దారుణ హత్యకు గురి కావడం సంచలనం రేపింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన తాటి పార్ధసారధి (42) మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా వరసగా రెండు రోజులు సెలవులు రావడంతో వారి స్వగ్రామం చర్ల గ్రామానికి వెళ్లి మంగళవారం ఉదయం బైక్ పై తిరిగి విధులకు హాజరు కావ డానికి వస్తుండగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శనగపురం శివారు భజనతండాలోని మిరప తోటలో గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా తలపై గొడ్డలితో నరికి హత్య చేశారు.ఉదయం తండాకు చెందిన కొంత మంది గ్రామస్తులు మిరప తోటలో పడి ఉన్న బైక్ ను, హత్యకు గురైన వ్యక్తిని చూసి పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై దీపికలు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి పరిశీలించారు.క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం పూర్తి వివరాలను సేకరించాయి. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి హత్య చేసిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. కుటుంబ కలహాలా లేక వివాహేతర సంబంధం కారణమా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. పార్ధసారథి పాఠశాల సిబ్బందితో కలిసిమెలిసి ఉండేవాడని, అలాంటి వ్యక్తి హత్యకు గురవడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడు పార్ధసారథికి భార్య స్వప్న, కుమారుడు భార్గవ సాయి, కూతురు మహేశ్వరి ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబాబాద్ సీఐ సర్వయ్య తెలిపారు.

# అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర, గీసుకొండ, సంగెం మండలాల్లో ప్రారంభించారు. నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. వర్ధన్న పేట నియోజకవర్గంలో ని ఇల్లంద గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి , పాలకుర్తి, తొర్రూర్. దేవరుప్పుల మండలం లో ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి, భూపాలపల్లి జిల్లాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మ హబూబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రా పటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ధనికులకు లాగానే సామాన్యులకు కూడా కడుపు నిండా అన్నం అందించాలనే లక్ష్యంతో సన్నం బియ్యం పంపిణీకి చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. రైతులు సన్న బియ్యం సాగు పెంచాలని గొప్ప ఉద్దే శంతో 500 రూపాయ లు బోనస్ ఇచ్చి ప్రో త్సహించడం జరిగిందన్ననారు. ఉమ్మడి జిల్లాలలో రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు.



# హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్లను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్ వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్ వారిగా బ్లూకోలట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని తెలిపారు. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పని చేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట్ హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్పెక్టర్లు సతీష్,సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.





తెట్టకుంటను ధ్వంసం చేసిన వారిపై

# చర్యలు తీసుకోవాలి

### ఇప్పగూడెం గ్రామ రైతుల వేడుకోలు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని 652 సర్వే నెంబర్లో సుమారు 150 ఎకరాల భూమి కలదు.అందులోని 40 ఎకరాల భూమిలో తెట్టకుంట గలదు.దాని కింద 40 దళిత కుటుంబాలు గత 50 సంవత్సరాల నుంచి భూమిని సాగు చేసుకుంటున్నారు. తాము ఈ ఒక్క కుంటద్వారానే ఒక్క పసల్ పంట పండించుకుని జీవనం సాగిస్తున్నామని రైతులు మంగళవారం తెలిపారు.ఈమధ్య కొంతమంది కుంటను ధ్వంసం చేయడం వల్ల తమ జీవనాధారం కోల్పోయామని బాధను వ్యక్తం చేశారు.కావున సంబదిత అధికారులు వెంటనే స్పందించి కుంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు నౌండ్ల గట్టుమల్లు,బొంకూరి మల్లయ్య, బొంకూరి మహేష్, బొం కూరి యాదగిరి,పాల భిక్షపతి,కమలమ్మ,గద్దల గట్టుమల్లు,గుండె లక్ష్మి,గుండె అనిల్ ,గుండె అశోక్,నౌండ్ల ప్రశాంత్,నౌండ్ల మల్లాకి,నౌండ్ల కిరణ్,నౌండ్ల ఏలీయా,బొంకూరి శ్రీనివాస్, బొంకూరి బాబు,గద్దల జయరాజు,బొంకూరి మల్లాకి,బైరపాక శ్రీనివాస్,బైరపాక నర్సయ్య,మాచర్ల ఎల్లయ్య,మాచర్ల యాకుబ్,దైద రాజు,బొంకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### భీందేవరపల్లి మండల ఇంచార్జిగా కొలిపాక సతీష్



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్01,మేజర్ న్యూస్(సూర్య):ఏఐసీసీ అద్వ ర్యంలో ఏర్పాటు చేస్తున్న జై బాపు, జైభీమ్ , జై సామ్విధన్ కార్య క్రమాని కిహుస్నాబాద్ నియోజ కవర్గంలోని భీందేవరపల్లి మండల ఇంచార్జ్ గాజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కొలిపాక సతీష్ మియమితు లయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఏఐసీసీ నాయకుడు చల్లా వంశీ చందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీవారి లకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## నెక్కొండలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నాయకులు

నెక్కొండ ఏప్రిల్ 1:నెక్కొండ మండల కేంద్రంలో డీలర్ గోరంట్ల వెంకట్ నారాయణ రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్ లు ప్రారంభించారు. ప్రతి పేదవాడికి ఆరు కిలోల ఉచిత సన్నబియ్యాన్ని ఆహారంగా అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నదన్నారు . ప్రతి ఒక్కరు తినే బియ్యాన్ని అందించాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ కొల్లి వెంకట సుబ్బారెడ్డి మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ఎండి అన్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి పోలిశెట్టి భాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ తాటికాయల యాకయ్య మోటం కిట్టు మాదారపు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సి అండ్ ఎండి సందీప్ కుమార్ సుల్తానియా

**డేంజర్ జోన్ ఇళ్ల సేకరణకు చర్యలు తీసుకోండి**

**వినతిపత్రం అందజేసిన భూ నిర్వాసితులు**

**సానుకూలంగా స్పందించిన జెన్కో సిఎండి**



మల్హార్, ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి ఓసిపీ బ్లాక్ 01 బొగ్గు గనిని మంగళవారం టీజి జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి మైన్ స్థితిగతులతో పాటు తాడిచెర్లలోని డేంజర్ జోన్ పరిసర ప్రాంతాన్ని వ్యూ పాయింట్ వద్ద నుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జెన్కో, ఏఎంఆర్ అధికారులను మైన్ గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం పట్ల అధికారులను అభినందించారు. ఓసిపి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాడిచెర్ల డేంజర్ జోన్ గృహాల సేకరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక భూ నిర్వాసితులు సిఎండి సందీప్ కుమార్ సుల్తానియాకు భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ఓసిపి బ్లాస్టింగ్ వల్ల తమ ఇండ్లు కూలిపోతున్నాయని ఓసిపి నుంచి వెదజల్లే దుమ్ము ధూళి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నామని వెంటనే డేంజర్ జోన్ గృహాల సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా గృహాల సేకరణకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి, సీఈఓ డిఎల్ఆర్ కె ప్రసాద్, ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాథరాజు, శ్రీధర్, కేటిపిపీ సీఈ ప్రకాష్, జెన్కో ఏజెంట్ జీవకుమార్, జీఎం మోహన్రావు, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ రవికుమార్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, జెన్కో, ఏఎంఆర్ అధికారులు పాల్గొనగా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.





# సన్నబియ్యం పంపిణీతో పేదల ఇంట్లో సంతోషం

**తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం**

**100 శాతం ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం**

**ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గీసుగొండ ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం గీసుగొండ మండల కేంద్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఎమ్మెల్యే రేవూరి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కష్ట కాలంలోనూ పేదలకు న్యాయం చేయడానికి,ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, 100% ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని పేర్కొన్నారు.ఆహార భద్రతకార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తామని,ఇది ఎంతో చారిత్రాత్మకమైన ఘట్టమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఆహారభద్రత చట్టం తీసుకొచ్చిందని,పేదలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని,ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలు పట్టించుకోవద్దని సూచించారు.కష్ట కాలంలోనూ సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు అందిస్తున్నామని తెలిపారు.సంపద సృష్టించే పనిలో ప్రభుత్వం ఉందని, త్వరలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలోవరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహశీల్దార్ రియాజుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ రవీందర్,డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లై కిరణ్,ఎంపీఓ ప్రభాకర్,ఏపీఎం సురేష్,మండల్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

### నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గణపురం,రూరల్ ఏప్రిల్ 01మేజర్ న్యూస్ సూర్య:పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇచ్చిన హామీలు నెరవేరుస్తామనినిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఇమ్మడి వెంకటేశ్వర్లు కు చెందిన మూడవ నెంబర్ రేషన్ షాప్ లో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని ముఖ్యంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం ప్రభుత్వం ప్రారంభించిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సాగునీరు విద్య వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతాంగానికి మేలు చేసే విధంగా సన్న బియ్యం పండించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులు స్పందించి 70 శాతం సన్న దాన్యం పండించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు. పేదవాళ్లకు ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు అనాధలకు కూడా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాములు , డీఎస్ఓ శ్రీనాథ్ తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, భూపాలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్ , మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్,మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, సుంకరి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.





## గ్రూప్ -1 సాధించిన తోట సోనికి ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు



హనుమకొండ , ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్-1 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 203 ర్యాంకు, మల్టీ జోనల్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించిన తోట సోనికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తోట సోని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన సందర్భంగా ఆయన శాలువా కప్పి సత్కరించి, పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సాదారణ పేద, మద్య తరగతి కుటుంబంలో జన్మించిన సోని గ్రూప్-1 అధికారిగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. తోట సోని భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన వారిలో సోనితో పాటు కాంగ్రెస్ నాయకులు పులి రాజు, సోని తండ్రి తోట దామోదర్ తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళాతో యువతకు ఉపాధి

### దామెర ఎస్ ఐ కొంక అశోక్



దామెర:సూర్య(మేజర్ న్యూస్)దామెర మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలోని యువతకు మంగళవారం సాయంత్రం ఈనెల నాలుగవ తేదీన పరకాలలో లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా పై దామెర ఎస్ ఐ కొంక అశోక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ యువత ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యం గా చదువుతూనే సమయాన్ని వృధా చేయకుండా ప్రైవేటు ఉద్యోగంలో నైనా చేరాలన్నారు.ప్రైవేటు ఉద్యోగం చేయడం ద్వారా తల్లిదండ్రులకు కుటుంబానికి కొంత చేదోడువా దోడుగా ఉంటుందన్నారు. తల్లిదం డ్రులు అనేక కష్టనష్టాలకు ఓర్చి చదివించారని వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈనెల నాలుగవ తేదీన నిర్వహించే జాబ్ మేళాలో తమ విద్యార్హతలకు అనుగు ణంగా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొంది జీవితాన్ని ఒక అడుగు ముందుకు వేసుకోవాలని సూచిం చడం జరిగింది. యువత ముందుగా ఏదో ఒక కంపెనీలో చేరి ఉద్యోగం చేసుకుంటూనే ప్రభుత్వ ఉద్యోగానికి సైతం చదువుతూ ఉండడంవల్ల కొంత కాలాన్ని వృధా చేయకుండా ఉంటుందన్నారు ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఎస్ఐ కొంక అశోక్ సూచించారు. ఈ అవగాహన సమావేశంలో అన్ని గ్రామాలకు చెందిన నిరుద్యోగ మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని మహిళ నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో తప్పనిసరిగా తాము పాల్గొని ఉద్యోగాన్ని సాధిస్తారనే ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.



## ప్రతి పేదింటికి సన్న బియ్యం అందించడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన సంగెం మండల నాయకులు మహిళలు

సంగెం, ఏప్రిల్ 01 (మేజర్ న్యూస్ సూర్య ): పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రతి పేద వాడి ఇంటికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు సంగెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వాగతం పలుకుతూ కోలాటాలతో ఆటపాటలతో బాణా సంచాలతో అతనికి మండల నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు మహిళలు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చారిత్రక పుట్టలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు.10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున సంగెం మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని,మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కులగణన చేసి బీసీ లకు విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక కారణాలు ఆర్థిక అసమానతలు తొలగి అందరూ సమానత్వం ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పేద వర్గాలకు వరం అన్నారు.ప్రతినెలా ఇక నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆహార భద్రత చట్టం చేసిన తర్వాతనే బియ్యం ఇచ్చే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని, పనికి ఆహార పథకం కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అమలు చేసేమన్నారు.గరీబ్ హఠావో నినాదంతో స్వర్గీయ ఇందిరాగాంధీ పాలనలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, విప్లవాత్మకమైన నిర్ణయాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి మండలాధికారులు ఎంపీడీవో రవీందర్ ఎమ్మార్వో రాజ్ కుమార్ మండల నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు వరం సన్న బియ్యం పథకం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

రాయపర్తి,ఏప్రిల్ 1(మేజర్ న్యూస్ సూర్య): పేద బడుగు బలహీన వర్గాలకు సన్న బియ్యం పంపిణీ పథకం వరం లాంటిదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపొందించారు అన్నారు ఈ పథకాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా సన్న బియ్యం పంపిణీ






చేయాలని అన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సన్న బియ్యం పంపిణీలో ఏమైనా ఇబ్బందుకు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 21 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ సంధ్యారాణి,తహసిల్దార్ ఏం శ్రీనివాస్,ఎంపీడీఓ జి కిషన్,మాజి టిపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి ఎండి నయీమ్ కాంచనపల్లి వణిజరాణి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యాఖ్యలకు ట్రాన్స్ జెండర్ ల నిరసన



కాటారం, ఏప్రిల్ 01, మేజర్ సూర్య న్యూస్: అసెంబ్లీలో ట్రాన్స్ జెండర్ అనే పదం రాగానే బీఆర్ఎస్ లీడర్లు నవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు రూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం 50 మంది ట్రాన్స్ జెండర్లను పైలట్ ప్రాజెక్టు కింద ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించినట్లు తెలిపారు. ఆ సమయంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు హేళనగా నవ్వడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మా ట్రాన్స్ జెండాలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ట్రాన్స్ జెండర్ లకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, సమాజంలో గౌరవంగా బతికేందుకు సహాయపడుతున్నారని వారు తెలియజేశారు. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని, అలాగే మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ శాసనసభ్యులు తక్షణమే ట్రాన్స్ జెండర్స్ కు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చెప్పాడుతామని ట్రాన్స్ జెండర్ జిల్లా అధ్యక్షురాలు రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో శాన్విత, ఫ్రూటీ, నిత్య, శానిష్ట, రస్నా, వారోడిని తదితరులు పాల్గొన్నారు.





## పేదలందరికీ సన్నబియ్యం అందించడమే

# ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**కొత్తపల్లిగోరి, కనిపర్తి గ్రామాలల్లో సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**

**అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ**

రేగొండ/కొత్తపల్లిగోరి, ఏప్రిల్ 01,మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్రంలోని పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు రేగొండ మండలంలోని కనిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యంను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.13,01,508 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం కనిపర్తి గ్రామంలో రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఎమ్మెల్యే స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. ఈ



కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, పార్టీ మండలాద్యక్షుడు నర్సయ్య,పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్వేతార్కలో శ్రీరాముని షోడశ ఉపచార పూజలు



వరంగల్ లీగల్:1 ఏప్రిల్: మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో చైత్ర వసంత నవరాత్రులు పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయ సన్నిధానంలో మంగళవారం శ్రీరాముని షోడశ ఉపచార పూజలు, సుందరకాండ, విష్ణు సహస్రనామ పారాయణాలు, శ్రీరాముని భజనలు, మూల మంత్ర హవనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రులు విశేష పూజలు ఉంటాయని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వ్యాపారవేత్త సత్యనారాయణ మృతికి సంతాపం

నెక్కొండ ఏప్రిల్ 1: నెక్కొండకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఉమామహేశ్వర క్లాత్ స్టోర్స్ యజమాని అందే సత్యనారాయణ (57) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆయన మృతికి వివిధ రాజకీయ పక్షాల నాయకులు సంతాపం ప్రకటించారు. సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు మారం రాము,కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, పొడిశెట్టి సత్యం, దేవనబోయిన వీరభద్రయ్య, బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, డోలి రవి, గరికపాటి శ్రీనివాస్, మహమ్మద్ వలి, జంపాల కేదారి, రాపాక లచ్చులు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



# యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేదిలేదు

### బీఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్ హెచ్చరించారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోబీఆర్ ఎస్వీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహేష్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను వేలం వేసి ఇతర ప్రైవేట్ , కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. అదే విధంగా విద్యార్థులు మా భూములు మాకు కావాలనీ శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపైన అక్రమం గా లాఠీచార్జి చేయిస్తూ వారిని అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందా ? లేక ప్రైవేట్ కార్పొరేటు పాలన నడుస్తుందా అని ప్రశ్నించారు. ఒక ప్రక్క తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నాశనం చేసే విధంగా ఆలోచన చేస్తుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం శోచనీయమన్నారు. విద్యాశాఖ తన దగ్గరే ఉంటుంది అని స్వయంగా ముఖ్యమంత్రి అన్నాడని, అంటే రాష్ట్రంలోని విద్యావ్యవస్థను నాశనం చేసి ప్రైవేట్ ,కార్పొరేట్ చేతిలో అప్పచెప్పె ప్రయత్నం చేస్తున్నారన్నారని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ , ఫీజు,



ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిగ నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేయాల న్నారు. ఇలాంటివి చేయకుండా ప్రభుత్వ ధనాన్ని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం దోచి పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. అరెస్టు చేసినా విద్యార్థులను విడుదల చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలలో జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ , బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలోని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మోష ,చాగంటి రమేష్, గుగ్గిళ్ల ప్రదీప్, కలకోటి అఖిల్, బొంకురి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ కమిటీ చైర్మన్ గా కోట సమ్మయ్య

మల్హార్, ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం గ్రామంలోని శ్రీ శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి ఆలయ నూతన చైర్మన్ గా కోట సమ్మయ్య ను గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఉపాధ్యక్షులుగా జాలిగపు రాజయ్య, ప్రదాన కార్యదర్శి గా రెవెల్లి లింగయ్య, కోశాధికారిగా సాదుల రాంమచంద్రం, సంయుక్త కార్యదర్శిగా మంతెన సమ్మయ్య లను ఎన్నికున్నారు. కాగ చైర్మన్ గా ఎన్నికైన కోట సమ్మయ్య ను మల్లారం గ్రామానికి చెందిన నేరెడుకొమ్మ సుగుణాకర్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# అక్రమ దళారుల అంతు చూసేవరకు ఊరుకునేది లేదు

### ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

### ప్రతి నిరుపేదలకు కడుపు నిండాతిండి పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం

### సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

నెల్లికుదురుఏప్రిల్ 1 మేజర్ న్యూస్(సూర్య): గత ప్రభుత్వంలోసన్న బియ్యం కాకున్నప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అందించకుండాదోపిడీచేసేదళారుల అంతు చూసేవరకు ఊరుకునేది లేదని మహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోనిఆలేరు గ్రామాపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఆవరణంలోమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినఅనంతరం ఏర్పాటు చేసినసమావేశంలోసభాధ్యక్షులుగా పంచాయతీ కార్యదర్శి మణిదీప్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు కడుపునిండా భోజనం చేసే విధంగాసన్న బియ్యంరాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచేసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలైనటువంటి సన్న ఒడ్లుపండిస్తే 500 బోనస్ అందిస్తామని చెప్పడంతోరైతులుసన్న వడ్లు



పండించిబోనస్ అందుకున్నారని,ఆ సన్న వడ్లనే మర పట్టించిఅవసరమైన పోషకాలను కలిపి సన్నబియాన్నిప్రతి ఒక్కరికి అందేలా రేషన్ పంపిణీ చేస్తున్నారనిఅన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ కార్డులుఎవరికి అందివ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో ఒకటైన రెండు లక్షల రుణమాఫీ చాలా మొత్తంలో అమలు అయిందని రుణమాఫీ కానీ రైతులుతన దృష్టికి తీసుకొస్తే రుణమాఫీ అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. సన్న బియ్యం పంపిణీరాష్ట్రంలో ఆహార భద్రతను బలోపేతం చేస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీకి ప్రతిఒక్కరుకృతజ్ఞులుగా



ఉండాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ ఓప్రేమ్ కుమార్, తహసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు,తొర్రూరు మార్కెట్ డైరెక్టర్లు సత్యనారాయణ,తూళ్ళ నరేందర్,యాక సాయిలు,పిఎస్సిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, డీలర్ల సంఘంమండల అధ్యక్షులు రాజేష్,స్థానిక డీలర్లు బాదం ఉప్పలయ్య,సోమ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు సత్యపాల్ రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్ గృహాల సేకరణకు చర్యలు తీసుకోండి

### జెన్కో సిఎండి కి వినతిపత్రం అందజేసిన భూ నిర్వాసితులు

మల్హర్, ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న గృహాలు, మిగులు భూములను సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల భూ నిర్వాసితులు మంగళవారం టిజి జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియాకు వినతిపత్రం అందజేశారు. తాడిచెర్ల ఓసిపి సందర్శనకు వచ్చిన జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియాకు తాడిచెర్ల ఓసిపిని ఆవరణలో కలిసి తాడిచెర్ల డేంజర్ జోన్ ప్రజలు ఎదుర్కొంటున్న భూ నిర్వాసితుల గోడు వినిపించారు. ఓసిపి బాంబు బ్లాస్టింగ్ వల్ల తమ గృహాల గోడలు బీటలు వారి కూలుతున్నాయని, ఓసిపి నుంచి వెలువడే దుమ్ము ధూళి కారణంగా అనేక వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సత్వరమే డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను సేకరించి సురక్షిత



ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. జెన్కో సిఎండి గృహాల సేకరణకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు తాండ్ర మల్లేష్, దన్నపునేని అశోక్ రావు, ఇందారపు చంద్రయ్య, బండి స్వామి,కేసారపు చంద్రయ్య, రావుల ఆంజనేయులు, అర్ని సత్యనారాయణ , రామిడి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒకరికి జైలు శిక్ష

### ఎస్ఐ రమేష్ బాబు



నెల్లికుదురుఏప్రిల్ 1మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందినకాలేరు సురేందర్ ఇంటిలోగత సంవత్సరం 2024 లోదొంగతనంకేసులో అరెస్ట్ అయిన నేరస్తుడు తొర్రూరు మండలం మడిపెల్లి శివారుసోమవరపు కుంటతండాకి చెందినబానోతు నవీన్ కిమంగళవారంమెజిస్ట్రేట్ ఎం సరిత విచారణ జరిపిమూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటుపదివేల రూపాయలజరిమానా విధించారనిఎస్సైరమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది రేవతి దేవి,కానిస్టేబుల్ వీరస్వామితదితరులు ఉన్నారు.

# రేషన్ బియ్యం ఇచ్చేది మోడీ ప్రభుత్వమే

### 5 కిలోల బియ్యాన్ని కేంద్రం,

### రాష్ట్రం కిలో బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తున్నది

### ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం ఉచితంగా అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ సొమ్మొకరిది సోకు ఇంకొకరిది చందనంగా వ్యవహరిస్తుందని భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు దాదాపుగా 11 సంవత్సరాల కాలం వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం చాలా మంచి ఉపయోగకరమని అన్నారు. ఆ సన్నబియ్యాన్ని ఇస్తున్నది కేంద్రంలో ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. సొమ్మొకరిది సోకు కోరిది అనే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి దాన్ని సన్న బియ్యంగా



తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. సంవత్సరానికి 10వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి నరేంద్ర మోడీ ఇస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలకు కూడా సన్న బియ్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తలేదని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ఐదు కిలోల బియ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కిలో బియ్యాన్ని మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారు మొత్తం కలిపి కేంద్రం వాటా 99 శాతం అయితే రాష్ట్రం వాటా ఒక శాతం అని అన్నారు. ఐదు కిలోల బియ్యం ఇచ్చే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ప్రతి డీలర్ షాపులో ఉంచాలనే అన్నారు. గొప్పలు చెప్పుకుంటూ కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్రం ఇక్కడ నడుస్తుందని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 222 రేషన్ దుకాణాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని తప్పకుండా ఉంచాలని అన్నారు. అదేవిధంగా ప్రతి డీలర్ షాపు



దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత? కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత? అనే పట్టికను రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ రాజధానిలో హెచ్ సి యు విద్యార్థిని విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్ని కాంతులకు గురవుతున్నాయని ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకూడదని ధర్నా చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నాని విచ్చిన్నం చేసి విద్యార్థిని విద్యార్థులు ఇష్టానుసారంగా ప్రవర్తించి పోలీస్ యంత్రాంగం మహిళలు అని కూడా చూడకుండా జుట్టు పట్టుకొని ఈడ్చుకొని వెళ్లడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ భూములను అమ్మ వద్దని చెప్పింది నువ్వు కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ జోహార్ లాల్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, జిల్లా నాయకులు మండల లవన్ కుమార్, గాధం కుమార స్వామి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, లకవత్ రాజ్, కుమార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్

కురవి ఏప్రిల్ 1,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించిందని సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ప్రభుత్వ





ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో 3106013 వ షాప్ నంబర్ లో సన్నబియ్యం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న సదుద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ సునీల్ రెడ్డి ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మడూరు గ్రామంలో సర్కారు సన్న బియ్యం పంపిణీ

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూరుఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనిరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను ప్రజలకు అందించేందుకు నాంచారి మడూరు గ్రామంలో . ఈ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు సరైన లబ్ధిదారుల కుటుంబాలకు చేరేలా మన వంతు కృషి చేయాలన్నారు. అలాగే, పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు కావాల్సిందిగా అధికారులను ఆదేశించా రు. సన్న బియ్యం పంపిణీ లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీపాద స్మారక జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం

మహాదేవపూర్ ఏప్రిల్ 1 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామములో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది,ఈ టోర్నమెంట్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ విలాస్ రావు ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ టోర్నమెంట్ ప్రారంభోచ్చావనికీ ముఖ్య అతిధిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ,జిల్లా నలుమూలల నుండి (40)టీం లు ఈ టోర్నమెంట్ లో



పాల్గొన్నాయిఈ టోర్నమెంట్ లో పాల్గొన్నా టీం సభ్యులకు జార్సీలు స్పాన్సర్ చేయడంజరిగింది.-అలాగే ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నా టీం సభ్యులకు అన్నదానం కార్యక్రమము కూడా ఈ టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అగోతు సుగుణ గారు, మంథని డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మలహార్ మండల అధ్యక్షులు బడితల రాజయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కూౌ అశోక్, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇజ్జజ్, మాజీ కాళేశ్వరం దేవస్థాన చెర్మన్ వామన్ రావు గారు,మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య,కాటారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## సొమ్ము కేంద్రానిది... సోకు రాష్ట్రానిది

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే


### వినుకొల్లు చక్రవర్తి మండల అధ్యక్షులు



ఏటూరు నాగారం. ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ సూర్య :ప్రతి ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న కేంద్రం ఒక్కో కిలో కు40 రూపాయలను వెచ్చిస్తున్న దిశ మొత్తం కూడా కేంద్రమే భరిస్తున్నది అలాగే కరోనా ఆపద సమయం నుంచి పేదలకు ఇబ్బంది కాకుండా ఉచిత పథకా న్ని నిరాటంకంగా ఇప్పటికీ కేంద్రం కొనసాగిస్తున్నది కేంద్రం ఐదు కిలోలు అందియగా రాష్ట్రం ఒక్క కిలో మాత్రమే కలుపుతు న్నారు సన్నబియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీంతో మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుతుంది ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమే మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమై ప్రజలను ఏ మార్చడానికి కేంద్ర పథకాన్ని కూడా వాడుకోవడానికి దిగజారారు ఇక మీ మాయ మాటలు ప్రజలు నమ్మరు. రాబోయే కాలంలో స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగైపోతుంది. అని ఆయన అన్నారు.

## భారత వినియోగదారుల సమాఖ్య

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రవణ్ కుమార్



నెక్కొండ ఏప్రిల్ 1: భారత వినియోగదారుల సమాఖ్య కన్జ్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమంతో మమేకమై వినియోగదారుల మండలిలో , పౌర సరఫరాల విభాగానికి సంబంధించిన ప్రభుత్వ కమిటీల్లో శ్రవణ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.1994లో వినియోగదారుల సాధారణ కార్యకర్తగా మొదలైన శ్రవణ్ ప్రస్థానంలో నెక్కొండ వినియోగదారుల మండలిని ఏర్పాటు చేసి మండల,వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పదేళ్లకు పైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. ప్రస్తుతం వినియోగదారుల మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రవణ్ కుమార్ కు జాతీయ నాయకత్వం సీసీఐలో చోటు కల్పించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ అడ్వైజరి కమిటీ ,ప్రైస్ మానిటరింగ్ కమిటీలలో పనిచేసిన శ్రవణ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా తనకు అప్పగించిన ఈ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ పూర్వ అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ లకు, తనను ఎంపిక చేసిన సీసీఐ చీఫ్ పాట్రన్ డాక్టర్ అనంత శర్మ, జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, డైరెక్టర్ కైలాష్ లకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సొమ్ము కేంద్రానిది -సోకు రాష్ట్రానిది



రాయపర్తి, ఏప్రిల్ 1(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన సన్న బియ్యం పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కొనసాగుతోందని,ధేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కరోనా కాలం నుంచి పేదలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని దీని కోసం ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుంటే సొమ్ము ఒకడిది సోకు ఇంకొకరిది అన్నట్లు సీఎం రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ద్వజమెత్తారు.మంగళవారం మండల కేంద్రాలో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.కరోనా విపత్తు వేళా పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధేశ వ్యాప్తంగా ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అది నేటికీ కొనసాగుతూనే ఉందని తెలిపారు.రేషన్ షాపులలో వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, జిల్లా నాయకులు గడ్డం నరేందర్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, మండల నాయకులు మందపురి రాజు, బండారి దినేష్, సోడియ సురేష్,రాకేష్ పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూముల

# కేటాయింపు ప్రక్రియ ఉపసంహరించుకోవాలి

### కంచె చేను మేసిన చందంగా ప్రభుత్వ తీరు

### యూవైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్



మల్హార్, ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సి యూ భూముల కేటాయింపు ప్రక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలని యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూమిని టిజిఐఐసి కి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టడం కంచె చేను మేసిన చందంగా ఉందని విమర్శించారు. దీనిని నిరసిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థులపై దాడి చేయడం అక్రమంగా నిర్బంధించడం దారుణం అన్నారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని కేవలం విద్యారంగ అభివృద్ధికి, పురోగతికి పరిశోధనకు మాత్రమే వినియోగించాలని ఇతరములకు కేటాయించరాదని నాటి ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నదని అన్నారు. ఇంత స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జవహర్ నవోదయ స్కూల్ కు ఏపీఎస్ ఆర్టీసీకి, స్పోర్ట్స్ అథారిటీకి, రంగారెడ్డి జిల్లా హెడ్ కోటర్స్ కు మండల రెవెన్యూ ఆఫీసుకు, అలాగే స్టాటిస్టికల్ సెర్చ్ కు, ఏపీ ఎన్జీవోస్ కి అంటూ పలు విభాగాలకు 2004 వరకు 680 ఎకరాల భూమిని కేటాయింపులు చేశారని అన్నారు. ఇప్పుడు టిజిఐఐసి కి 400 ఎకరాల భూమిని వివిధ ప్రైవేట్ కంపెనీలకు కేటాయించారని తెలిపారు. ఈ భూమి మొత్తంగా యూనివర్సిటీ కాంపౌండ్ లోనే ఉంది అని దీన్ని ప్రభుత్వ భూమి అనడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. హెచ్ సి యూ భూములను అన్యాక్రాంతం చేయడం అనవాతిగా వస్తుందని పర్యావరణాన్ని దెబ్బతీయమే కాకుండా నగరాలకు అక్సీజన్ అందించే వృక్షలను ధ్వంసం చేయడం, వీటితో మనుగడ సాగిస్తున్న పశుపక్షాదులను అంతమొందించడం జాతి నిర్మాణానికి ఉపయోగపడే, పరిశోధనలకు అవకాశం లేకుండా చేయడం విధ్వంసక చర్య అని మండిపడ్డారు. వెంటనే హెచ్ సి యూ భూముల కేటాయింపు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రైతు సంఘం నాయకుడు బుర్రి కుమారస్వామి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేటలో సన్న బియ్యం పంపిణీ

దామెర సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా దమ్మ న్నపేట మాజీ సర్పంచ్ దుబాసి రాజేందర్ మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాలకు సన్న బియ్యం ఒక కల అని అది నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభు త్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్, గ్రామ మాజీ వార్డు మెంబర్లు తిగుల్ల చిరంజీవి,గడల బాబు, బోళ్లరవి, సాదు మహేందర్,కార్యకర్తలు దుబాసిరాజు, పాండవుల రాజయ్య గాలిసత్యం,గడల రాజు వెల్దండి శరత్,డీలర్ సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వానిదే



### ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడంలో యావత్ భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, ప్రతి రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం ఇస్తామని మాట ఇచ్చాము అమలు చేస్తున్నామని ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాల ందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు.అనంతరం మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 41 మంది లబ్దిదారులకు రూ.13,42,5000/చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈ కార్యక్రమములో టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్,తోట గట్టయ్య, దొంతుల శ్రీనివాస్ , బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ మండల నాయకులు వంగ నరేష్ పలువురు మండల కాంగ్రెస్ నేతలు, అధికారులు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.





# తెలంగాణ లో బుల్డోజుర్ ల ప్రభుత్వం

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్

రఘునాథ పల్లి ఎప్రిల్ 1 మేజర్ న్యూస్ సూర్య:-తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురుల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ అన్నారు మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజురులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జి చేస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గొడుగు రమేష్ నాయకులు మనిత్ రాజ్ తదితరులు ఉన్నారు





### వ్యాపారి సత్యనారాయణ మృతికి

### కాంగ్రెస్ నేతల సంతాపం

నెక్కొండ ఏప్రిల్ 1:నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఉమామహేశ్వర క్లాత్ స్టోర్ యజమాని అందే సత్యనారాయణ అనారోగ్యంతో మర ణించగా పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మంగళవారం సంతాపం ప్రకటించారు. సంతాపం తెలిపిన వారిలో నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ ర సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, వెంకటసుబ్బారెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ ,తాళ్లూరి నరసింహస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ,గంధం సుధాకర్, మెట్టు నరసింహారెడ్డి ,సుబ్బారెడ్డి, ముివ్వ వెంకటేశ్వర్ రెడ్డి వజ్రాల వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### నిరుపేదల కు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్

నర్సింహులపేట ఏప్రిల్ 1 సూర్య మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం, నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్.పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. నిరుపేదల కుటుంబాల కళ్ళల్లో వెలుగులు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ కి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. మంగళవారం మండల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని పేద ప్రజలకు అందించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతామని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల కూడా మండలంలోని ఏ గ్రామంలోనైనా నిరుపేద కుటుంబాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో యాకయ్య, డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రేషన్ డీలర్స్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరం లాంటిది

### మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సాబీర్ అలీ

### భాగిర్తిపేటలో స్థానిక కాంగ్రెస్ నేతలతో

### కలిసి సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

రేగొండ,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరం లాంటిదని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.సాబీర్ అలీ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో ఉన్న రెండు రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సాబీర్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యంకు బదులుగా సన్నబియ్యం అందిస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అద్భుతమైనదని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు లకు ఎండి సాబీర్ అలీ, స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాటూరి తిరుపతి గౌడ్, కాంగ్రెస్







గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీపతి సంతోష్ గౌడ్,ఉపాధ్యక్షులు బొడ్డోరి శ్రీనివాస్, పెండెల చేరాలు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆకుతోట రంజిత్, నాయకులు శ్రీపతి రవి, చెనమల్ల రాజు, తోట రాజేందర్, వీరమల్ల అశోక్, ఒల్లాజి సాంబయ్య, బొజ్జం ప్రవీణ్, రూపిరెడ్డి రవీందర్ రెడ్డి, పెండెల రాము,చెన్నోజు వెంకన్న, పసుల మొగిలి, పసుల లక్ష్మణ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### బెట్టింగ్, గేమింగ్ లకు దూరంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఎప్రిల్ 01 మేజర్ న్యూస్: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్లకు, ఐపీఎల్ బెట్టింగులకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్ లు, గేమింగ్ యాప్ లకు బానిసలుగా మారి, అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీసు శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగుల వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి ఆత్మహత్యలు చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్ లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

### ప్రతి పేదింటికి సన్న బియ్యం అందించడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



### తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని కాజీపేట లో గల 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటినుండి సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటలోని 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమిడి ప్రాంతంలో ప్రారంభించడం జరిగింది అని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని, అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 62వ డివిషన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాజీపేట మండల రెవెన్యూ ఆఫీసర్ భావ్ సింఘ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు గొట్టముక్కల రమణారెడ్డి, సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు పలడుగుల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, మహమ్మద్ అంకుష్, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయ రావు, బుర్ర బాబు రావు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్ తదితరలు పాల్గొన్నారు.



### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

గణపురం రూరల్ ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో మంగళవారం లబ్ధిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ. 8, లక్షల 36, వేల కు పైగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### సొమ్ము కేంద్రానిది దానం రాష్ట్రానిది



శాయంపేట,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ సూర్య : కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ గత 6 సంవత్స రాలుగా రేషన్ బియ్యం ఉచితంగా సరఫరా చేస్తుం దని, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కూడా కేంద్రంలో బిజెపి సర్కార్ సరఫరా చేస్తుందని దీంతో అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని బిజెపి పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కెసిఆర్ సర్కార్ ఒక కేజీ బియ్యానికి ఒక రూపాయి మాత్రమే చెల్లించి మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుందని, అయినా కూడా బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను ప్రజలు నమ్మలేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే గొప్పలు చెప్పడానికి ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేజీ బియ్యానికి 40 రూపాయలు చెల్లిస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పది రూపాయలు చెల్లించి బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్కు దక్కాల్సిన గౌరవాన్ని దక్కకుండా రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు.

### మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు మాజీ సీఎం, కడియం పరామర్శ

పర్వతగిరి ( ఏప్రిల్ 1) సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లుకు చెందిన వరంగల్ ఏనుమాముల మార్కట్ మాజీ ఛైర్మన్ తక్కళ్లపెల్లి నారాయణరావు తల్లి సుబధ్రదేవి ఇటీవల మృతి చెందగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ఆయనను పరామర్శించారు. సుభద్రదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ సుభద్రదేవి మృతికి గల కారణాలను ఫోన్లో అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపెల్లి భాస్కర్‌రావు, రాజేశ్వర్‌రావు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ల్యాదల్ల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్ ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ తల్లి ల్యాదళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందగా మంగళవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట గణపురం కాంగ్రెస్ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఆసరాగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండ



పాలకుర్తి ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గుంటోజు మధు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్ పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే సన్నబియ్యం సరఫరా

### బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సరఫరా అవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా రేషన్ షాపుల ముందు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం బోర్డులను బిజెపి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బియ్యం సేకరణ నుంచి రవాణా వరకు అన్ని ఖర్చులను కేంద్రం భరిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా రేషన్ షాప్ ల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీలో చేసే వ్యయం కేవలం రూ.10 మాత్రమేనని, మిగతా రూ.40 మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించుతోందని ఆయన వివరించారు. రైతుల వద్ద నుంచి బియ్యం కొనుగోలు, సంచుల తయారీ, కూలీల వేతనం, రవాణా తదితర వ్యయాలన్నింటిని కేంద్రం నేరుగా భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం, ఉపాధ్యక్షులు దొంగల వేణు, నాయకులు రాణా ప్రతాప్, బైరి సదానందం, ఐలయ్య, వికాస్, శ్యామ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి

### తహసిల్దార్ ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని రేషన్ కార్డు లబ్ధిదారులకు, డీలర్లు సక్రమంగా అందించాలని భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని భీమదేవరపల్లి, గట్లనర్సింగాపూర్ గ్రామాల్లోని చౌక ధరల దుకాణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నెలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. భీమదేవరపల్లి మండలంలో 13897 రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈ పథకంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ పకడ్బందీగా జరగాలని రేషన్ డీలర్లకు సూచించారు. రేషన్ డీలర్లు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజు, కాంగ్రెస్ నాయకులు డబ్బా శంకర్, సదానందం, రేషన్ డీలర్ మార్పాటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని తెలిపారు.రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు.అనంతరం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, మండల మహిళ అధ్యక్షురాలు బండిపల్లి మణెమ్మ, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు,పసులాది వెంకటేష్, మారజోడు సంతోష్, లోనే శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్, పసులాది ప్రశాంత్,మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో సకలజనుల ఆనందం










ఆత్మకూరు, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్( సూర్య):ఈరోజున నీరుకుల్లా గ్రామం లో కామారం గ్రామంలో పెంచికలపేట గ్రామంలో మొదలగు ఆత్మకూరు మండలం హనుమకొండ జిల్లా లో గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు ఇనుముల రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం గౌరవనీయులు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వడం జరిగినది .ఇందులో వివిధ గ్రామాలకు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ రంజిత్ కుమార్ ను సన్మానించిన సీఐ



శాయంపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గత 5 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ కె రంజిత్ కుమార్ ఇటీవల జరిగిన బదిలీలలో శాయంపేట నుండి బదిలీ కావడంతో మంగళవారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి పరకాల రూరల్ సీ.ఐ. పి రంజిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీపై వెళ్లడం సహజమని, బదిలీపై ఎక్కడికి వెళ్ళినా ఉద్యోగం పట్ల బాధ్యతాయుతంగా అంకిత భావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం బదిలీపై వెళ్తున్న రంజిత్ కుమార్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కె అశోక్, ఏఎస్ఐ కుమారస్వామి,శాయంపేట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభం







### ప్రతి పేదవాడికి కూడు,, గూడు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం,,,
### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,,

పెద్దవంగర, ఏప్రిల్ 1, (సూర్య న్యూస్)ప్రతి పేదవాడికి కూడు గూడు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆకలితో అలమటించకుండా ఆత్మగౌరవంతో ఉంటూ కడుపునిండా మూడు పూటలు తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం పథకాన్ని తీసుకురావడం ఎంతో గర్వకారణం అని, ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క పేదవాడికి లబ్ధి చేకూరుతుందని, ఆర్థిక భారం తగ్గడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలియజేశారు. ఉచిత బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని, అనునిత్యం పరీక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ,ఎంపీడీవో, ఎమ్మార్వో, తోపాటు ఇతర అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు గోపాల్ నాయక్, పూర్ణచందర్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పొడిశెట్టి సైదులు, సీతారాం నాయక్, చిలుక దేవేంద్ర,దాసరి శ్రీనివాస్,హరికృష్ణ, ఆవుల మహేష్, మహిళా కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే సన్నబియ్యం సరఫరా

### బిజెపి మండల అధ్యక్షుడు
### శ్రీ రామోజు శ్రీనివాస్

ఆత్మకూరు, ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సరఫరా అవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా రేషన్ షాపుల ముందు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం బోర్డులను బిజెపి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప్పు గళ్ళ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. బియ్యం సేకరణ నుంచి రవాణా వరకు అన్ని ఖర్చులను కేంద్రం భరిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా రేషన్ షాప్ ల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీలో చేసే వ్యయం కేవలం రూ.10 మాత్రమేనని, మిగతా రూ.40 మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించుతోందని ఆయన వివరించారు. రైతుల వద్ద నుంచి బియ్యం కొనుగోలు, సంచుల తయారీ, కూలీల వేతనం, రవాణా తదితర





వ్యయాలన్నింటిని కేంద్రం నేరుగా భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి అల్లే మహేందర్ రేషన్ డీలర్లు సీనియర్ నాయకులు , , తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం లేకుండా ఇతర ఫ్లెక్సీలు ఎందుకు పెట్టారు? మాజీ శాసనసభ్యులు ధర్మారావు.



హసన్పర్తి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ (సూర్య)సొమ్మొకరిది.. సోకొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మర్తినేని ధర్మారావు తీవ్రంగా ఖండించారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ సందర్భంగా మంగళవారం హసన్పర్తి లోని రేషన్ షాపులను బిజెపి నాయకులు పరిశీలించారు. జాతీయ పంపిణీ పథకం ద్వారా బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఎందుకు పెట్టలేదని రేషన్ డీలర్లను, అధికారులను ప్రశ్నించారు. హసన్పర్తి లోని రేషన్ షాప్ పరిశీలిస్తున్న సందర్భంగా ప్రజలకు ఇది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యం.. ఇంకా ఐదు సంవత్సరాల వరకు ఇలానే ఇస్తారు అని ప్రజలకు తెలియజేసారు. మోడీ చిత్రపటాన్ని తానే స్వయంగా పెట్టి ప్రజలకు తెలియజేశారు.

వీరితోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి గారు, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరిశంకర్, తాళ్ల శ్యామ్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెకిలం రాజేశ్వరరావు, కందుకూరి శ్రీకాంత్, నంద రవితేజ తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కట్కూరి...





పరకాల రూరల్ ఏప్రిల్ 1మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి పేదల గుడిసెల్లో ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొనేలా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం నాగారం. పైడిపల్లి. కామారెడ్డి పల్లి. కాంగ్రెస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , డైరెక్టర్ దాసరి బిక్షపతి మరియు ఆయా గ్రామాల అద్యక్ష, కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.పేదలకు సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం పేద వారి ఆకలిని తీర్చే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే పేదవాడికి ప్రతిరోజు పండగే పండగ అని ఇది ప్రజా పాలన ప్రభుత్వం, ప్రజల గురించి ఆలోచించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనియాడారు.

# మండల కేంద్రంలోని పీహెచ్ సీ తనిఖీ





## ఓపి టైమింగ్స్ పాటించాలని సూచన ప్రతి పేషెంట్ తో మర్యాద గా మాట్లాడాలి త్వరలో 24 గంటల సేవలను అందిస్తాం డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

శాయంపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది ఓపి టైమింగ్స్ పాటించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషంట్లతో మర్యాదగా మసులుకోవాలని హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచించారు.మంగళవారం శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 9 పీహెచ్ సిలలో ఆరోగ్య మహిళా క్లినిక్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే శాయంపేట పిహెచ్ సినీ తనిఖీ చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో ఆయన మాట్లాడుతూ ప్రతి స్త్రీ మంగళవారం రోజున స్త్రీ వైద్యురాలితో నిర్వహించే పరీక్షలలో తమ ఆరోగ్య సమస్యలను తెలియపరచి తగిన వైద్యం పొంది డాక్టర్ ఇచ్చే సూచనలను పాటించాలని తెలిపారు. అనంతరం 32 మంది మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని, సంవత్సరంలో 2822 మంది స్త్రీలను పరీక్షించి 35 మంది స్త్రీలనుండి రక్త నమూనాలను సేకరించి టీ హబ్ హనుమకొండకు పంపించడం జరిగిందని డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ అపర్ణ తెలియజేశారు. ఓపి సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓపి టైమింగ్స్ పాటించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషంట్లతో మర్యాదగా మాట్లాడాలని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేయాలని అన్నారు. వేసవికాలంలో వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల ఆరోగ్య సేవలను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...



## మాట ఇచ్చి మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ.. సన్న బియ్యం రాకతో పల్లెలలో సంబరాలు.. నడికుడలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి..

నడి కూడ ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ సూర్య:దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా పేద ప్రజల ముఖాలలో చిరునవ్వు చూడాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నడికుడ మండల కేంద్రంలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పనులను చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ బిజెపి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని స్థానిక సమరంలో సత్తా చూపించాలని అన్నారు. రాబోయే రోజులలో పల్లెలలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే ఎక్కడా లేదు అని సన్న బియ్యం రాకతో పల్లెల్లో సంబరాలు జరుపుకుంటున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు



ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ గుడి కట్టుకున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు. తహసిల్దార్ నాగరాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల. సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్. ఏపీఎం రమాదేవి. డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహాలు రావు మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రేషన్ డీలర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూరు చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలుగూరి రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చారిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టాడని స్పష్టం చేశాడు. గత పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా ప్రజలకు కలిగించే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడూరి సరోజన, మంగ రామచంద్రం, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొమురయ్య, జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ఇట్టవేన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కమలాపూర్ ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని హైస్కూల్ 1990-91 వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు గ్రామంలోని సాధన రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అట్టహాసంగా జరుపుకున్నారు. అందరు ఒక చోట చేరి వారు చదువుకున్న సమయంలో పాత జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నారు. వారి కుటుంబ సభ్యుల వివరాలు ఒకరికొకరు వివరించుకుంటూ ఆనంధంగా గడిపారు. వయసును మరిచి ఆట,పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. 35 సంవత్సరాల తరువాత ఇంత మంది ఒకే వేదిక పైకి చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారి వయసును మరిచి మరొక సారి బాల్యం లోకి వెళ్లి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలసాని దేవేందర్,నద్దునూరి భద్రయ్య, మార్క వెంకటేశ్వర్లు, చెరాల రమేష్ ,తౌటం శ్రీనివాస్,పిల్లల విద్యాసాగర్ ,సాంబయ్య,పుల్ల సమ్మయ్య,పుల్ల ఏలీయా, మాట్ల పున్నం,మార్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కడుపు నింపడానికే సన్న బియ్యం పంపిణీ







**- సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబంలో ప్రతి రోజూ పండుగే**

**- పేదవాడి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.**

**- త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ.**

**ప్రణవ్ బాబు**

కమలాపూర్ ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్రంలో పండిన సన్న బియ్యం ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా వ్యవసాయ రంగంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేసిన నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రణవ్ బాబు ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పేదలైన రేషన్ కార్డు లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉగాది రోజున నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామనీ రాష్ట్రంలోని రైతులకు,వ్యవసాయానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులైన వారికి త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,డైరెక్టర్లు శివ కృష్ణ,లింగయ్య,శ్రీనివాస్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్,పార్టీ సీనియర్ నాయకులు పొడేటి బిక్షపతి,రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్ రావు,నాంపల్లి ప్రభాకర్,మారేపల్లి మహేష్, విష్ణు దాసు వంశీధర్ రావు, పుల్ల శోభన్ బాబు, యూత్ ప్రెసిడెంట్ దూడ శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

**రామాలయంలో పోస్టర్ ఆవిష్కరణ..**

కమలాపూర్ లోని రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాములోరి కళ్యాణానికి రావాల్సిందిగా ప్రణవ్ బాబు ను ఆహ్వానించారు.

## నిరుపేదలందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం







**సన్న బియ్యం పథకం నిరుపేదల కుటుంబాలకు ఒక వరం**

**అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**ఎమ్మెల్యే డా మురళీ నాయక్**

గూడూరు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య :-సూర్య నిరుపేదలందరికీ సన్న బియ్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదలకు ఒక వరమని ఏ ప్రభుత్వాలు ఉన్నా సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని నియోజకవర్గంలో గూడూరు మండలంలో 30,865 మంది ప్రజలకు 6 కిలోల చొప్పున చిన్న బియ్యాన్ని అందిస్తున్నామని ఇది చరిత్రలో శాతం శాశ్వతంగా నిలిచిపోయే పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని పేదలు దొడ్డు బియ్యం తినలేరని మిల్లర్లు దళారులు సైక్లింగ్ చేస్తున్నారని ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజు పండగ జరగాలన్న ఆలోచనతో పేదవారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్నవ వడ్లు పండించిన రైతు ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించామని ఆయన అన్నారు,అనంతరం గూడూరు మండలానికి సంబందించిన (146) మంది లబ్ధిదారులకు రూ 14,616,936 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారుఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, ఎమ్మార్వో శ్వేత కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల రాజేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న బీరం శ్రీపాల్ రెడ్డి మధు చంటి స్వామి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తేజస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మనోహార్ రెడ్డి



శాయంపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రంలోని మాందారిపేట గ్రామానికి చెందిన జిన్న తేజస్విని రెడ్డి ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 4వ ర్యాంక్ సాధించిన శుభ తరుణంలో శాయంపేట మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షులు గంగుల మనోహార్ రెడ్డి తేజస్విని రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన వెంట దొయిపడి శ్రీనివాసరావు , చొక్కారావు, రాజు తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస సేవా కేంద్రం ఏర్పాటు




కమలాపూర్ ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో గుండె బాబు రాజీవ్ యువ వికాస పథకం సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీలు నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన యువ వికాస సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మీసేవ, ఆన్లైన్ సెంటర్ల వద్ద ఎండకు లైన్ లో నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హతలను బట్టి 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు వివిధ రకాల యూనిట్ లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస పథకమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకముకు దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పొడిగించిందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పిండి మిల్లు యజమానుల సంఘం ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల వెంకన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న ఇనుగుర్తి పిండి మిల్లు యజమానుల సంఘం మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5,000/- రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ తాజుద్దీన్ ఖాన్, పింగిలి శ్రీనివాస్, ఎండి జలీల్, కాయితోజ్ వెంకటాచారి, ఒరుగంటి కిష్టయ్య, వద్దిరాజు వెంకటేశ్వర్లు, నాళ్ళ చంద్రయ్య,దత్తాత్రేయ,కాయితోజ్ సందీప్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదల పక్షపాతి





**- నాడు నేడు ఎన్నడూ 'హస్తం'తోనే మేలు**
**- పేదల ఆకలిని పట్టించుకోని గత బీఆర్ఎస్ పాలకులు**
**- కాంగ్రెస్ వచ్చాకే అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత**
**- కాంగ్రెస్ నాయకుడు మాలోతు బీకూ నాయక్**

మరిపెడ,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య):నాడు నేడు ఎన్నడూ కాంగ్రెస్ పేదల పక్షపాతిగానే ఉందని, నాడు ఇందిరమ్మ హయాంలో భూములు, ఇండ్లు ఇచ్చి పేదలకు ఆపన్న హస్తం అందించి కాంగ్రెస్ పార్టీయే అని, మళ్లీ నేడు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోని 90లక్షల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ నాయకుడు మాలోతు బీకూ నాయక్ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో కార్డు దారులకు మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా జాటోతు రాంచంద్రునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో పేదలను ఎన్నడూ పట్టించుకోలేదని, వెనుకబడిన వారిని మరింత అణచివేశారన్నారు. స్వార్థ పూరిత పాలన కొనసాగించి వారి అనుయాయులకే సంక్షేమాలను అందించి ప్రజలను మోసగించారని ఆరోపించారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని 3కోట్ల మంది ప్రజలకు సన్నబియ్యం అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతోందన్నారు.నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ షాపుల్లో తక్కువ ధరలకు 9రకాల వస్తువులు అందించారని,మళ్లీ నేడు రేషన్ షాపుల్లో సన్నబియ్యం అందించటంతో పేదలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పారదర్శకతతో సంక్షేమాలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాలోతు బిక్షపతి,మాజీ సర్పంచ్ భూక్యా సేవ్య నాయక్,మాజీ ఎంపిటిసి బాలాజీ కుమార్, గ్రామ నాయకులు భూక్యా రామ్మూర్తి,మాలోతు కిషన్, జర్పుల కిషన్,తేజావత్ నాను,పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జర్పుల రామన్న నాయక్,తిరుపతి నాయక్,మహేందర్,భాస్కర్, గోపాల్, పరిష,ప్రభాకర్, సుధీర్, తదితరులు ఉన్నారు

## నిరుపేద ప్రజలకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.



**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..**
**కోరుకొండపల్లి లో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే..**

కేసముద్రం,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద ప్రజలకు సన్న బియ్యం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... సన్న బియ్యం పథకం నిరుపేదలకు ఒక వరమని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, తహసీల్దార్ దామోదర్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి..



**- భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో..**
**- జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

మరిపెడ,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య):లేబర్ కార్డులు ఉన్న కార్మికులు ఐదు సంవత్సరాల కాలపరిమితి అయిపోతున్న సందర్భంగా వారం రోజుల ముందు ప్రతి కార్మికుడు రెన్యువల్స్ చేయించుకోవాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు.మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం కామెండ్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. కార్డుల కాలపరిమితి అయిపోయిన 11 లక్షల కార్డులు రెన్యువల్స్ ఆగిపోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ కార్డులన్నిటిని రెన్యువల్స్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చిన నిధులను కార్మికులకే ఖర్చు పెట్టాలని, కార్డులను రెన్యువల్ చేయకుండా ప్రభుత్వం మభ్యపెడుతుందని అట్టి నిధులను వేరే శాఖకు తరలించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల కార్డులు అన్ని రెన్యువల్ చేసి ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల నాయకులు కామెండ్ల వెంకన్న, సూరబోయిన బిక్షం, సుంకరి వెంకన్న, బల్లెం ఉప్పలయ్య, పోలపాక వెంకన్న, జినక సైదులు, వాసు, నాగరాజు, నవిల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## "రాజీవ్ యువ వికాస" సహాయక కేంద్రం ఏర్పాటు : ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య ):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "రాజీవ్ యువ వికాస" దరఖాస్తుల స్వీకరణ సహాయక కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస పథకం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు కోసం దరఖాస్తు గడువు ఏప్రిల్ 5 వరకు ముగుస్తుండగా, దానిని ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం పొడగించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ, ఈబీసీ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకానికి ఇప్పటివరకు ఆన్ లైన్ ద్వారా సుమారు 731 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో వెల్లడించారు. ఇప్పటివరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు, ప్రింట్ కాపీలతో పాటు ధ్రువీకరణ పత్రాలు (క్యాస్ట్, ఇన్ కమ్, ఆధార్, పాన్ కార్డు, రేషన్ కార్డు) జతపరిచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సహాయక కేంద్రంలో ఇవ్వాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా, రాజీవ్ యువ వికాస పథకంపై పంచాయతీ కార్యదర్శులు విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు.

## భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు



దేవరుప్పుల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలోని చిప్పరాళ్ల బండ తండా గ్రామానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు బీజేపీ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు పెద్దగౌని రాజు అధ్యక్షతన పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. దేశం ప్రగతి పదంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పాలన బిజెపి సిద్ధాంతాలు నచ్చి పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరుతున్నారని దుబ్బ రాజశేఖర్ గౌడ్ తెలియజేశారు. పార్టీలో చేరిన వారు జరుపుల నర్సింహా దారావత్ శ్రీనివాస్ దాసర్ల రాజ్ కుమార్ దరావత్ సురేందర్ దరావత్ రవి దాసర్ల కిష్టయ్య దాసర్ల నాగయ్య దాసర్ల వెంకన్న జరుపుల దేవా నాయక్ జరుపుల చంద్రు దారావత్ నరసింహా భూక్య రవీందర్ దాసర్ల కనకయ్య గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ మహేష్ యువమోర్చా నాయకులు కరుణాకర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



- దంతాలపల్లి తహసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు

దంతాలపల్లి,ఏప్రిల్01 (సూర్య న్యూస్ ): దంతాలపల్లి మండల కేంద్రంలోని డీలర్ గుట్టారెడ్డి రేషన్ బియ్యం షాప్ వద్ద తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తహసిల్దార్ చంద్రరాజశేఖర్ రావు,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ తో కలిసి మంగళవారం ప్రారంబించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డీలర్ తాడ అజయ్ కుమార్ ,డైరెక్ట్ వాసు పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్,జిల్లా నాయకులు లింగారెడ్డి,కొమ్మినేని రవీందర్, మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,తండా రాములు, పోన్నోటి బాలాజీ,ఓలాద్రి రమేష్ రెడ్డి,వెంకటానారయణ,వెలిశాల శంకర్,మోహన్,మండల యూత్ ఉపాధ్యక్షులు బెల్లి సంపత్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాసరెడ్డి,మహేష్,వీరన్న,సందీప్,సాయి, సంపత్,వీన్,అజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ







- ఊరూరా సన్న బియ్యం జాతర
- రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా షురూ
- పలు గ్రామాల్లో సీఎం రేవంత్,మంత్రి ఉత్తమ్, విప్ రాంచంద్రునాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- ఆయా గ్రామాల్లో కార్డుదారులకు అందించిన నాయకులు

మరిపెడ,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల వ్యాప్తంగా ఊరూరా రేషన్ షాపుల వద్ద సన్నబియ్యం జాతర కొనసాగింది.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందించేలా నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు ఉగాది రోజు సీఎం రేవంత్ రెడ్డి హుజుర్ నగర్ లోని ఓ రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించగా మంగళవారం మండల వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాంతాల్లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది.మరిపెడ మున్సిపాలిటీలోని సీతారంపురం డీలర్ మల్లయ్య షాపులో,లోక్య తండాలోని డీలర్ శ్రీను షాపులో,మరిపెడలోని భద్రయ్య షాపులో మరిపెడ తహసీల్దార్ డి.సైదులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.తొమ్మిదో వార్డులోని డీలర్ నర్సింహారావు షాపులో వార్డు మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం మరిపెడ మండలంలోని రాంపురం,చిల్లంచర్ల, ఉల్లేపల్లి,భూక్యతండా, బురహాన్ పురం, అబ్బాయిపాలెం, జర్పులతండా, బాబోజిగూడెం,వీరారం, తండ ధర్మారం,బాలిని ధర్మారం,యల్లంపేట, మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,బోర గంగయ్య,మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, షేక్ అఫ్జల్,గుండగాని వెంకన్న,సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,గండి వీరభద్రం,గండి బుచ్చిబాబు,వంగూరి అశోక్, అలువాల ఉపేందర్, దూగుంట్ల వెంకన్న, కారంపుడి ఉపేందర్, యాకుబ్ జానీ,జర్పుల ఉపేందర్,వెంకన్న,బోడ్డు వెంకన్న,మద్దోజు వెంకన్న, నూనవత్ వెంకన్న,చలమల్ల మహేష్,నవీల సావిత్ర, బాల్య తండాలో జర్పల విజయ్,తండ ధర్మారం మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మాజీ సర్పంచ్ లక్పతి, కాంగ్రెస్ నాయకులు గుగులోతు నరేందర్, తదితరులు పాల్గొన్నారు

## వలస కార్మికులతో ఉపాధి కోల్పోతున్న పెయింటర్స్..



కేసముద్రం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య):వలస కార్మికుల వలన స్థానిక పెయింటర్స్ ఉపాధి కోల్పోతున్నారని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కే సముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ మిత్ర పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ భవనాలను అందంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న పెయింటర్స్ సంక్షేమ కోసం కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారం సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల వల్ల స్థానికంగా పెయింటింగ్ వృత్తినే నమ్ముకుని ఉన్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారాన్ని సకాలంలో అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, శాశ్వత అంగవైకల్యానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, 55 సంవత్సరాల నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వేల్పుగొండ ఏలియా, లింగాల శ్రీను, గద్దల యాక స్వామి, లైసెట్టి భాస్కర్, సింగరపు కుమార్, జన్ను వీరస్వామి, జలంపల్లి శ్రీను, బాబు,సింగారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్నా ఆలయ నిర్మాణం అంటే చాలు వెంటనే విరాళం అందించే నిండు గుణం కలిగిన వ్యక్తే చిలువేరు సమ్మి గౌడ్

## సానుకూల స్పందన తనకు తెలిసిన ఏకైక మార్గం చిలువేరు సమ్మి గౌడ్

## అభివృద్ధి కావాలంటే చాలు స్పందించి నిలబడే ఏకైక వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్

## ఆలయ నిర్మాణాలకు సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయం.



కేసముద్రం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య): అన్నా ఆలయ నిర్మాణం అంటే చాలు వెంటనే స్పందించే మనసున్న మారాజు చిలువేరు సమ్మయ్య గౌడ్ అని పలువురు తండావాసులు పేర్కొన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.25 వేల విలువైన గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా తండా వాసులు సమ్మయ్య గౌడ్ ను శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా సహృదయంతో గ్రానైట్ లేదా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు, ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి సమ్మి గౌడ్ అని అన్నారు.అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్థమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోత్ బద్రు,బానోతు వెంకన్న (డోజర్), గుగులోత్ బద్రు, భూక్య రవి,బానోత్ మోహన్, బానోత్ సుక్య, తేజావత్ పవన్,బానోత్ రమేష్, బాధావత్ వెంకన్న భానోత్ తులసి రామ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి..



కేసముద్రం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం కోరుకొండ పెల్లి గ్రామంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గౌడిశాల వెంకన్న పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గౌడిశాల వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీలోని కేసముద్రం విలేజ్ దర్గా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అన్నారు .అదేవిధంగా కేసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం 50 పడగల ఆసుపత్రి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదల ఆత్మగౌరవ పథకం





## సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

## సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య):పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్లకార్డు ఉన్న వారందరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసినట్లు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్ని సరుకులు పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ పథకం నిర్వహణ అమలును ప్రభుత్వం సజావుగా కొనసాగిస్తుందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు డిప్యూటీ తహశీల్దారు లచ్చు నాయక్ ఆర్ఐ రాజు ఎస్సీ ఎస్టీ బీసి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మండల మహిళా అధ్యక్షురాలు బాగాల మాలతి రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న మండల పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు - ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య):మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు శ్రీకారం చుట్టారని,ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచి పోతుందన్నారు. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని,మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కులగణన చేసి బీసీ లకు విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక కారణాలు ఆర్థిక అసమానతలు తొలగి అందరూ సమానత్వం ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండలపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ప్రధాన కార్యదర్శి డీలర్ వెంకటేశ్వర్లు, బరుపట్ల కిరీటి అయోధ్య, మైనార్టీ నాయకులు బాబుమియా (చిరు ) మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళపెల్లి సత్తయ్య మరణం పార్టీకి తీరనిలోటు

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్ళపెల్లి సత్తయ్య మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి సత్తయ్య చిత్రపటానికి పూలు చల్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,ఎస్సి,ఎస్టీ,బిసి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల మహిళా అధ్యక్షురాలు బాగాల మాలతి రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు, సోషల్ మీడియా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమగాని అంజమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన భీమగాని అంజమ్మ ఇటీవల మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలు చల్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,ఎస్సి,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల మహిళా అధ్యక్షురాలు బోగాల మాలతి రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.